<u>ఎస్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన                                తేదీ.08.08.2024

<u>ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి పర్యటన సందర్భంగా భద్రత ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., మరియు జిల్లా కలెక్టర్ సృజన ఐ.ఏ.ఎస్.</u>

అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని 9వ తేదీ శుక్రవారం ఎస్.టి.ఆర్.జిల్లా విజయవాడ నగరం గవర్నర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్మలపల్లికళాక్షేత్రం నందు నిర్వహించే ఆదివాసీ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు వస్తున్న సందర్భంగా ఆయా ప్రాంతాలలో  ఏర్పాటు చేస్తున్న కట్టు దిట్టమైన భద్రత, పటిష్ట బందోబస్తు ఏర్పాట్లపై *పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., జిల్లా కలెక్టర్ జి.సృజన ఐ.ఏ.ఎస్., ఇతర అధికారులతో కలిసి ఈ రోజు ది.08.08.2024 తేదిన తుమ్మలపల్లికళాక్షేత్రంను పర్యవేక్షించి సభా వేదిక ఏర్పాటు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల పార్కింగ్, ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరక్కుండా చేపడుతున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.

ఈ నేపధ్యంలో ఈ కార్యక్రమానికి విచ్చేయు ప్రముఖులకు మరియు ప్రజలకు లా & ఆర్డర్ మరియు ట్రాఫిక్ పరంగా ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు, బందోబస్తు ఏర్పాట్లలో ఎక్కడా అలసత్వం ప్రదర్శించకుండా భద్రతా పరంగా ఎటువంటి చిన్న లోపాలు లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి ఆదేశాలు జారీచేయడంతో పాటు, తగు సూచనలను అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు గౌతమీ షాలి ఐ.పి.ఎస్., ఎ.బి.టి.ఎస్.ఉదయరాణి ఐ.పి.ఎస్.,  కె.చక్రవర్తి, మున్సిపల్ కమీషనర్ హెచ్.ఎం. ధ్యానచంద్ర ఐ.ఏ.ఎస్., ఏ.డి.సి.పి.డి.ప్రసాద్, ఏ.సి.పి.లు ఇతర శాఖల అధికారులు, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.